సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
శుక్రవారం 07 మార్చి 2025 : పేజీలు 8

## అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

ఆకాంక్ష జిల్లాల ఆశయసాధన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



2లో

# మైదుకూరు టూ కృష్ణపట్నం వయా బద్వేలు..

# రేషన్ దందా!




- రెచ్చిపోతున్న రేషన్ మాఫియా
- బహిరంగంగానే గోడౌన్లు - రైస్ మిల్లుల నిర్వహణ
- నెలకు 200 లారీలకు పైగా బియ్యం అక్రమ రవాణా
- జిల్లా సరిహద్దులు దాటించి నేరుగా కృష్ణపట్నం పోర్టుకే..
- మాఫియాకు సలాం కొట్టి సహకరిస్తున్న కొందరు అధికారులు, అధికార పార్టీ నేతలు


**కడపబ్యూరో, మేజర్‌న్యూస్ :**

2లో

కడప జిల్లాలో రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. పేదల కడుపు కొట్టి వందల టన్నుల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు. బహిరంగంగానే జిల్లా సరిహద్దులు దాటించి సొమ్ము చేసుకుంటున్నారు. బద్వేల్ ను గేట్ వేగా చేసుకొని వందల లారీలలో యదేచ్ఛగా కృష్ణపట్నం పోర్టుకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి విదేశాలకు చేరుతున్నాయి. దీంతో జిల్లా నుంచి నెలకు 200 లారీలకు పైగా బియ్యం అక్రమ రవాణా సాగుతున్నట్లు తెలుస్తోంది. బియ్యం నిల్వలు చేసే గోడౌన్లు.. మిల్లులు కళ్ళ ముందే కొనసాగుతున్నా - అక్రమాలకు పాల్పడుతున్నా వాటిపై చర్యలు తీసుకునే దిక్కే కరువయ్యారు. మైదుకూరు, బద్వేల్ ను కేంద్రాలుగా చేసుకుని ఇరువురు వ్యాపారులు ఈ దందా సాగిస్తున్నారు. వీరిపై ఎన్నిసార్లు ఫిర్యాదులు అందిన జిల్లా అధికార యంత్రాంగం సైతం చూసి చూడనట్లు వ్యవహరించటం విశేషం. దీంతో ఈ మాఫియా రేషన్ దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది.

## ఆర్టీపీపీలో కాంట్రాక్ట్ కార్మికుడు గుండెపోటుతో మృతి

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని డాక్టర్ ఎమ్ వి ఆర్ ఆర్టిపిపి నందు కాంట్రాక్ట్ కార్మికుడిగా పాత కోల్ ప్లాంట్ నందు మెకానిక్‌గా పనిచేస్తున్న నాగరాజు(40) గురువారం మృతి చెందాడు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే మృతి చెందాడంటూ ఆర్టిపిపి గేటు వద్ద మృతదేహంతో బంధువులు భార్య ధర్నా నిర్వహించారు. మృతుడు భార్యకు 29 బేసిక్ మీద 22,000 జీతంతో ఉద్యోగం ఇవ్వాలంటూ డిమాండ్ చేసిన బంధువులు, భార్యకు ఉపాధి కల్పిస్తామన్న యాజమాన్యం.మృతుడు తాడిపత్రికి చెందిన వ్యక్తి ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు.మూడు నెలల క్రితం నాగార్జున కంపెనీలో పనిచేసే



కాంట్రాక్టు కార్మికుడికి 15 లక్షల రూపాయలు కంపెనీ యాజమాన్యం ప్రకటించిన మాదిరిగానే 15 లక్షల రూపాయలు ఏపీ జెన్కో యాజమాన్యం ఇస్తూ మరియు గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఏఐటియు యూనియన్ ఆర్టిపిపి రీజినల్ కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఆగిన ట్రాక్టరును ఢీకొన్న కంటైనర్ లారీ

### ఇద్దరు మృతి పలువురికి గాయాలు

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :**
మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో ట్రాక్టర్ ను లారీ ఢీకొన్న సంఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తలారి లక్ష్మీదేవి (52) అక్కడికక్కడే మృతి చందగా, వెంకట ఆంజనేయులు (50) ప్రొద్దుటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు మిగతా ముగ్గురికి గాయాలు అయ్యాయని యర్రగుంట్ల పోలీసులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చిలమకూరు నుంచి నిడిజీవ్వి నాపరాయి గనులకు పనులకు పోతుండగా ముద్దనూరు వైపు నుంచి వస్తున్న లారీ అధిక స్పీడుతో వచ్చి ట్రాక్టర్ వెనుక భాగంలో ఢీకొంది. ఢీకొన్న ప్రాంతం నుండి దాదాపు 5 మీటర్ల దూరంలో ఆగిన ట్రాక్టర్. ఈ ప్రమాదంలో తలారి లక్ష్మీదేవి,వెంకట ఆంజనేయులు మృతి చెందగా రోశయ్య, ఓబయ్య, గుర్రప్పలతో పాటు సుబ్బయ్య, బాలయ్య, హరినాథ్, ఓబయ్య, గాయాలు అయినవి. వెంటనే స్థానికులు 108 వాహనం లో ప్రభుత్వ ఆసుపత్రికి మిగతా 2పేజీలో



# మైదుకూరు టు కృష్ణపట్నం వయా బద్వేల్.. రేషన్ దందా!

ప్రభుత్వం మారినా జిల్లాలో బియ్యం అక్రమ రవాణా ఆగడం లేదు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినా రేషన్ మాఫియా దూకుడు తగ్గటం లేదు. అధికారుల అండతో యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. వందల టన్నుల పేదల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. జిల్లా లోని మైదుకూరు, బద్వేల్ ను కేంద్రాలుగా చేసుకొని రేషన్ దందా బహిరంగంగానే సాగుతోంది. మైదుకూరు కేంద్రంగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు. దీనికోసం ప్రత్యేకంగా నాలుగు గోడౌన్లను నిర్మించారు. బియ్యాన్ని మిల్లింగ్ చేసి ప్యాకింగ్ చేసేందుకు రెండు రైస్ మిల్లులు కొనసాగుతున్నాయి. మైదుకూరు నాలుగు రహదారులకు ప్రధాన కేంద్రంగా ఉండటంతో జమ్మలమడుగు మొదలు మైలవరం, పెద్దముడియం, ప్రొద్దుటూరు వరకు అక్రమంగా కొనుగోలు చేసే రేషన్‌ను మైదుకూరుకు తరలిస్తారు. అదేవిధంగా చాగలమర్రి, దువ్వూరు మండలాల నుంచి కూడా మైదుకూరుకే చేరవేస్తారు. ఇటు చెన్నూరు, ఖాజీపేట, కమలాపురం, వల్లూరు, పెండ్లిమర్రి మండలాల నుంచి మైదుకూరు గోడౌన్లకు చేరుస్తారు. ఇక్కడ మిల్లింగ్ చేసి వివిధ కంపెనీల పేర్లతో ప్యాకింగ్ చేస్తారు. అక్కడి నుంచి బియ్యాన్ని బద్వేల్ మీదుగా జిల్లా సరిహద్దులు దాటించి కృష్ణపట్నం పోర్టుకు చేరుస్తున్నారు. అదేవిధంగా బద్వేల్ కేంద్రంగా చేసుకొని కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి కోడూరు మండలాల నుంచి సేకరించిన బియ్యం బద్వేలుకు తరలిస్తారు. ఇక అట్లూరు, గోపవరం, బ్రహ్మంగారిమఠం, వనిపెంట తదితర ప్రాంతాల నుంచి వచ్చే బియ్యాన్ని కూడా బద్వేలులో నిల్వ చేస్తారు. దీనికోసం బద్వేలు లో నాలుగు గోడౌన్లను బహిరంగంగానే ఏర్పాటు చేశారు. రేషన్ బియ్యాన్ని మిల్లింగ్ చేసేందుకు ప్రత్యేకంగా రెండు రైస్ మిల్లులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ కూడా మైదుకూరు తరహాలో బియ్యం పాలిసింగ్ చేసి ప్యాకింగ్ చేస్తారు. ఇలా సేకరించి ప్యాకింగ్ చేసిన బియ్యాన్ని పిపి కుంట మీదుగా జిల్లా సరిహద్దు దాటించేస్తున్నారు. అక్కడ నుంచి నేరుగా బియ్యం లారీలు పోర్టుకు చేరుతున్నాయి. ఇలా బద్వేల్, మైదుకూరు కేంద్రాల నుంచి నెలకు 200 లారీల వరకు రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతున్నాయి. ఈ రవాణా వ్యవహారమంతా అధికారుల కళ్ళముందే బహిరంగంగానే సాగుతోంది. కానీ ఎవ్వరూ నోరు మెదపరు. తమకు తెలియదు - సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తారు. తాజాగా బుధవారం బద్వేలులో 700 బస్తాలతో బియ్యం లారీ పట్టుబడటం గమనార్హం. అయితే, టన్నుల కొద్ది రేషన్ బియ్యం పట్టుబడుతున్నా అక్రమార్కుల్లో బెదురన్నది కనిపించడం లేదు. బద్వేల్, మైదుకూరు కేంద్రాలుగా రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు, ఆరు కాయల చందంగా సాగిపోతోంది.

**అప్పుడప్పుడు హడావుడి చేసే అధికారులు..**

రేషన్ దందా శృతిమించిన సందర్భంలో విజిలెన్స్ ఎన్ ఫోర్స్‌మెంట్ అప్పుడప్పుడు కాస్త హడావిడి చేస్తున్నారు. ఫలితంగా తరలిపోతున్న వందల టన్నులలో ఒకటి అరా పట్టుబడుతున్నాయి. రైస్ మిల్లుల్లో తనిఖీలు చేసినా, తనిఖీలకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినా పోలీసు, రెవెన్యూ, రాష్ట్ర పన్నులు, రవాణా తదితర శాఖల మధ్య సమన్వయం - సహకారమనేది అనిపించదు. ఫలితంగా రేషన్ మాఫియాకు ఏమాత్రం అడ్డుకట్టపడటం లేదు. జిల్లాలో వందల టన్నుల బియ్యాన్ని పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నాయి. కిలో బియ్యానికి రూ.43 చొప్పున ఖర్చవుతున్నాయి. వీటిని రేషన్ మాఫియా కిలో రూ.11 చొప్పున కార్డుదారుల నుంచి కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి మిల్లులకు ఆ తర్వాత రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. మొత్తం జిల్లాలో పంపిణీ చేసే రేషన్ బియ్యంలో 60 శాతం నల్లబజారుకు తరలిస్తున్నట్లు అంచనా.

**చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినా - ముందే సమాచారం..**

మరోవైపు చెక్‌పోస్టుల్లో ఏ షిఫ్టులో ఎవరు ఉంటున్నారన్న సమాచారం ముందుగానే మాఫియా నిర్వాహకులకు చేరుతోంది. దీంతో వ్యవహారాన్ని చక్కదిద్దేస్తున్నారు. ముందుగా పైలెట్ వాహనం వెళ్తూ రూట్ క్లియర్ చేస్తారు. ఆ తర్వాత బియ్యం లారీ సరిహద్దులు దాటిపోతుంది. అదేవిధంగా అధికారులు ఎప్పుడు దాడులు చేస్తారో కూడా నిర్వాహకులకు తెలిసిపోతుంది. అధికారులు నిజాయితీగా వ్యవహరించాలని ప్రయత్నించిన మామూళ్ల కలవాటుపడ్డ ఒకరో ఇద్దరో సిబ్బంది దాడుల సమాచారాన్ని కూడా లీక్ చేస్తున్నారు. ఇక స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి ఒత్తిళ్లు ఉండనే ఉంటున్నాయి. ఇలా.. రేషన్ మాఫియాకు కొందరు అధికారులు, అధికార పార్టీ నేతలు సలాం కొడుతూ సహకరిస్తున్నారు. దీంతో బద్వేల్, మైదుకూరు కేంద్రాలుగా రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు, ఆరు కాయల చందంగా బహిరంగంగానే సాగిపోతోంది.

# ఆగిన ట్రాక్టరును ఢీకొన్న కంటైనర్ లారీ

(మొదటి పేజీ తరువాయి)

తరలించారు. సంఘటన స్థలాన్ని తహసిల్దార్ శోభన్ బాబు, సీఐ నరేష్ కుమార్ పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ట్రిపుల్ ఐటిలో ఆడిటోరియంను వినియోగంలోకి తీసుకురావాలి

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి లో విద్యార్థుల సౌకర్యార్థం దాదాపు 40 కోట్ల తో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులు గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయాయని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి శాసన మండలిలో ప్రస్తావించారు. దాదాపు 8500 మంది విద్యార్థులు ఉన్న త్రిబుల్ ఐటీ లో వారికి ఉపయోగపడుతుందనీ కానీ ఆడిటోరియం నిర్మాణం పనులు నిర్మాణ సంస్థ నిర్వాకం వల్ల పూర్తిగా నిలిపివేశారని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆడిటోరియం పనులు పూర్తి చేసి వినియోగం లోకి తీసుకురావాలని శాసన మండలిలో విద్యాశాఖ మంత్రి నార లోకేష్ ను ఆయన కోరారు.

# ప్రారంభమైన ఉపాధి హామీ పథకం పనులు




రాజుపాళెం, మేజర్‌న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు మండలంలో ప్రారంభమయ్యాయి ప్రస్తుతం 650 మంది కూలీలతో పంట కాలువలు వంకలలో పూడికతీత పనులు చేపడుతున్నారు. వ్యవసాయ పనులు లేని కాలంలో కూలీలకు ఉపాధి కల్పించే లక్ష్యంగా వేసవికాలంలో ఉపాధి హామీ పథకం పనులు ద్వారా వారికి ప్రయోజనం కల్పిస్తున్నారు ప్రస్తుతం ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉదయం 6 నుంచి 11 గంటల వరకు పనులు చేపట్టే విధంగా నిర్దేశించారు రోజు కూలి వేతనంరూ 300 కాగా వారు చేసే పనిని బట్టి రూ270 వరకు వచ్చే అవకాశం ఉంది ఇంకా మండలంలో ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంది పనులేని కాలంలో ఉపాధి హామీ పథకం కూలీలకు ప్రయోజనకరంగా మారింది ఈ ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఎప్పటినుంచో రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

**కడప, మేజర్‌న్యూస్ :** ఆకాంక్ష జిల్లాల (ఆస్పిరేషన్ డిస్ట్రిక్ట్స్) ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ బోర్డు రూమ్ హాలు నుండి ఆకాంక్ష జిల్లాల ఆశయసాధన కార్యాచరణ ప్రగతి పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం నుండి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్ట్స్ డా.సచిన్ మిట్టల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. “నీతీ ఆయోగ్” ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. అందులో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని(అభివృద్ధి)... ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అనంతరం జిల్లాలో చేపడుతున్న ప్రగతిపై పి పి టి ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ డా.సచిన్ మిట్టల్ కు వివరించారు. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరానికి ఒక సారి 6 అంశాలకు సంబంధించి కీ పారామీటర్ ఇండికేట్ (కెపిఐ) పాయింట్ల ఆధారంగా.. ప్రగతిని లెక్కించడం జరుగుతుందని తెలిపారు. అందులో.. ముఖ్యంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ - నైపుణ్యాభివృద్ధి, గృహనిర్మాణం, వ్యవసాయం, పశుపోషణ, మౌలిక సదుపాయాలు మొదలైన శాఖల్లో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరుగుతోందని ఆయనకు వివరించారు. అలాగే జిల్లాలో పోస్టల్ శాఖ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సేవలను మెరుగ్గా ప్రజలకు అందజేస్తున్నామని తెలుపగా జిల్లా కలెక్టర్‌ను అందుకు ఆయన అభినందించారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక స్వాలంబన కార్యక్రమాల ద్వారా స్వయం సహాయక సంఘాలు లబ్ధి పొందుతూ ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. వ్యవసాయ అనుబంధ హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ వంటి రంగాల ద్వారా కూడా స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారన్నారు. రాబోవు ఐదు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అందుకు అనుగుణంగా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తామని వివరించారు. జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అందుకోసం.. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. సంతృప్త స్థాయిలో నిర్దేశిత లక్ష్యం మేరకు సాధించిన ప్రగతి ఆధారంగా.. ప్రోత్సాహకాలను కూడా భారీ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆ మేరకు.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పీడీ కిరణ్ కుమార్ సిపిఓ హజ్రతయ్య, పరిశ్రమల శాఖ జి ఎం చాంద్బాషా,ఐసిడిఎస్ అధికారిని శ్రీలక్ష్మి,హార్టీ కల్చర్ డిడి సుభాషిని అనిమల్ హస్బండ్రీ జేడీ శారదమ్మ, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజరు జనార్ధన్, పోస్టల్ అధికారులు ఎన్ ఆర్ భాష,తదితర అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు.



# ముగ్గురు ముద్దాయిలకు జరిమానా విధించిన సీనియర్ సివిల్ జడ్జి పద్మశ్రీ

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో జనవరి నెల 2016 సంవత్సరంలో నైట్ బీటు డ్యూటీలో ఉన్న ఇద్దరు కానిస్టేబుల్ ల పై పోరుమామిళ్ల గిరినగర్ కు చెందిన ప్రవీణ్ కుమార్, అలాగే పోరుమామిళ్ల పట్టణానికి చెందిన నూర్ భాషా, మున్వర్ లు పబ్లిక్ లో న్యూసెన్స్ చేసి మరియు పోలీసులపై దాడి చేసి వారి విధి నిర్వహణకు భంగం కలిగించడంతో అప్పుడు వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఆ కేసు సంబంధించి గురువారం కోర్టులో విచా రణ జరగగా నేరము రుజువు అయినందున ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి పద్మశ్రీ జరిమానా విధించడం జరిగింది. ఒకవేళ నిందితులు జరిమా నా కట్టని యెడల ఆరు నెలల సాధారణ జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి సకాలంలో సాక్షులను కోర్టుకు హాజరు పరిచి, నిందితులకు శిక్షపడేటట్లు చేశారు. ఉన్నతాధికారులు హెడ్ కానిస్టేబుల్ ను అభినందించడం జరిగింది.


# గ్రామ పంచాయతి కార్యాలయము

## రంగసముద్రం, పోరుమామిళ్ళ మండలం,

## టెండర్ ప్రకటన

ఆర్.సి.నెం. 05/2025 తేది : 07/03/2025

వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ళ మండలం, రంగసముద్రం పంచాయతి కార్యాలయములో ఈ దిగువ కనపరచిన కాంట్రాక్ పోస్టులలో వాటికి ఎదురుగా చూపబడిన కాలమునకు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఆసక్తి కల్గిన వ్యక్తుల నుండి టెండర్లు కోరబడుచున్నవి కావున ఈ క్రింది తెలుపబడిన పోస్టులలో పనిచేయుటకు ఉత్సాహము కలవారు తేది 05/03/2025 నుండి10/03/2025 తేదీన మధ్యాహ్నం 12 గంటల వరకు సిల్డ్ కవర్లో టెండర్లు టెండర్ బాక్స్ యందు వేయవలెను. అదే రోజు అనగా 10-03-2025 సాయంత్రం 4 గంటలకు శ్రీ సర్పంచ్ రంగసముద్రం గ్రామ పంచాయతి వారిచే హాజరైన టెండర్‌దారుల పక్షములో టెండర్లు తెరవబడును. ఇతర వివరములకు కార్యాలలయ పనిదిన వేళలలో తెలుసుకోవచ్చును.

| క్రమ సంఖ్య | కాంట్రాక్టు పని వివరములు | కావలసిన వ్యక్తుల సంఖ్య | పనిచేయవలసిన కాలము | చెల్లింవలసిన దరావత్తు |
|---|---|---|---|---|
| 1. | పారిశుద్ధ్యము నిర్వహణ | 04 | 01-04-2025 నుండి 11-03-2026 | రూ. 100-00 |
| 2. | రక్షిత మంచినీరు సరఫరా | 04 | 01-04-2025 నుండి 11-03-2026 | రూ. 100-00 |
| 3. | వీధి విద్యుత్ దీపములు | 02 | 01-04-2025 నుండి 11-03-2026 | రూ. 100-00 |

ఈ టెండర్ల ప్రక్రియ మొత్తం గ్రామ పంచాయతి నిబంధనలకు లోబడి నిర్వహించుటకు తుది నిర్ణయము గ్రామ పంచాయతికి వుంటుంది.

సం/- శ్రీ ఏ రాజవ్ రెడ్డి,
పంచాయతి కార్యదర్శి,

సం/- శ్రీ చిత్తా రవి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్
రంగసముద్రం పంచాయతి.


షరతులు :- పైన తెలిపిన టెండర్లను ఏ సమయములోనైనా వాయిదా వేయుటకు మరియు రద్దు చేయుటకు గ్రామ పంచాయతికి వారికి అధికారము కలదు. మిగతా షరతులు మరియు వివరములకు కార్యాలయ పనివేళలో తెలుసుకోవచ్చును.

# వైవీయూలో క్యాంపస్ డ్రైవ్‌కు విస్తృత స్పందన




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఉద్యోగ అవకాశాలను పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తామని, విద్యార్థులు విశ్వవిద్యాలయంలో లభించే వనరులను సద్వినియోగం చేసుకోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రధాన ఆచార్యులు ఎస్. రఘునాథ రెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయ ప్లేస్ మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య జి. విజయభారతి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో గురువారం రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. డ్రైవ్ ను విశ్వవిద్యాలయ ప్రధాన ఆచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య రఘునాథరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని క్యాంపస్ డ్రైవ్ లు నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యాలకు ప్రత్యక్ష శిక్షణలు ఇస్తామన్నారు. ఆచార్య పి పద్మ మాట్లాడుతూ ప్రతిభగల విద్యార్థులు ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్, శ్రీ చైతన్య స్కూల్స్ ప్రతినిధులు రాత పరీక్ష ఇంటర్వ్యూ, డెమో ద్వారా వారి సంస్థలకు అవసరమైన వారిని ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ సెల్ సభ్యులు డాక్టర్ రెడ్డయ్య, డాక్టర్ గణేష్ నాయక్, డాక్టర్ కె. లలిత విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాద్ దివిస్ లేబరేటరీ సంస్థతో వైవియు ప్లేస్మెంట్ సెల్ పరస్పర ప్రయోజనాల కోసం అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు. విద్యార్థులకు ఆన్లైన్ విధానంలో శిక్షణ, కార్యశాలల ద్వారా నైపుణ్యాలను పెంపొందిస్తారని ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య విజయభారతి వెల్లడించారు.

# బ్రౌన్ గ్రంథాలయాన్ని సందర్శించిన విద్యార్థులు



**ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని గురువారం కడప పట్టణం నాగరాజు పేటలోని మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్ (గుండాచారి) విద్యార్థులు సందర్శించారు. గ్రంథాలయ నిర్మాణం గురించి తెలుసుకున్నారు. వివిధ విభాగాల్లోని పుస్తకాలను చూశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి గ్రంథాలయానికి తీసుకు రావడం పట్ల యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య ఫణితి ప్రకాష్ బాబు, కులసచివులు ఆచార్య పి. పద్మ, సంచా లకులు ఆచార్య జి.పార్వతి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (గుండాచారి) ఉపాధ్యాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు




**జమ్మలమడుగు( ప్రొద్దుటూరు) మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణంలో మహిళ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కడప జిల్లా పోలీస్ శాఖ వారు సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ, వికసిత ఫౌండేషన్ సంయుక్తంగా కలసి శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొద్దుటూరు డిఎస్పి పుతి భావన రావడం జరిగింది. పాల్గొన్న మహిళలు విద్యార్థినిలు వేసినటువంటి ముగ్గులను పరీక్షించి వారిని మెచ్చుకున్నారు. సంస్కృతి సాంప్రదాయం వంటి వ్యవహారాలన్నింటిని కూడా పాటించి వన్నె తెచ్చేది మహిళలే అని డిఎస్పి అన్నారు. అలాగే ఈ సందర్భంగా సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళలు ముగ్గుల పోటీనందే ఇంతటి ప్రతిభ కనబరచడం జరిగింది ఒక ప్రణాళిక బద్ధమైనటువంటి వ్యవహారం కుటుంబాన్ని తీర్చిదిద్దే శక్తి మహిళకు ఉంటుందని తెలియజేశారు. శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ మహిళా మణుల కోసం వారి యొక్క ఔన్నత్యం కోసం ఎన్నో కార్యక్రమాలు నేను నిర్వహిస్తున్నాను అదేవిధంగా ఈ మహిళా దినోత్సవం సందర్భంగా కూడా రేపు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ మాట్లాడుతూ మా కళాశాల వేదికగా మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం మాకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఈ కార్యక్రమా నిర్వహణకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్, దావీద్, డాన్సర్ మహి, భారతి, జ్యోతి, సలీం కళాశాల అధ్యాపక బృందం పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

## జిల్లా అధ్యక్షుడు పులిమి ప్రసాద్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధ నకు కృషి చేయడం జరుగుతుందని మాల మహానాడు (పెంటా రావు) వర్గం జిల్లా అధ్యక్షుడు పులిమి ప్రసాద్ అన్నారు. గురువారం నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద ఉన్న తన కార్యాలయంలో ఆయ న విలేకరు లతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్నా మాలలు ఇంకా ఆర్థికంగా వెనుక బడి ఉన్నారని ఆవేదన వ్యక్తంచే శారు. ఇప్పటికీ ఇళ్లు, ఇళ్ళ స్థలాలు కోసం పోరాటం చేయాల్సి వస్తోం దని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు దళితుల సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని కోరారు . మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. రాష్ట్రం లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టు లను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మాలలకు జరుగుతున్న అన్యాయం పై పోరాటం చేస్తామని చెప్పారు.

# జిల్లాలో మెడికల్ మాఫియాని అరికట్టాలి: ఏఐవైఎఫ్




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని స్థానిక సిపిఐ కార్యాలయం హెూచిమిన్ భవన్‌లో జరిగిన మీడియా మిత్రుల సమావేశంలో కడప జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రులు పేద ప్రజలను పీడించుకుతింటున్నాయని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ జిల్లా కార్యదర్శి ఈర్లముతక శరత్ కుమార్ లు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో వేళల్లో ప్రవేట్ ఆసుపత్రులు ఉన్నాయని ఆ ఆసుపత్రుల్లో ఓపీ నుండి మొదలుకొని మందుల వరకు పూర్తిగా పేద ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నాయని వీధికొక్క ఆర్ఎంపి సెంటర్ పుట్టి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని వారు వాపోయారు. ప్రైవేట్ ఆస్పత్రులు,డయాగ్నస్టిక్స్ సెంటర్లు,చిన్నపిల్లల కేర్ సెంటర్లు విచ్చలవిడిగా ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క హాస్పిటల్లో ఓపి 200/- పెట్టి చిన్న రోగంతో పోయిన లేనిపోని టెస్టులు రాసి వేలకు వేలు దండుకుంటున్నారని వారు ఆరోపించారు. డయాగ్నస్టిక్ సెంటర్ అయితే మరీ దారుణంగా సాధారణ కాన్పు అవుతున్న కూడా పేషెంట్ ని మరియు వారి బంధువులను భయభ్రాంతులకు గురిచేసి సాధారణ కాన్పు కష్టం అని చెప్పి ఆపరేషన్ చేసి లక్షల రూపాయలు దన్నుకుంటున్నారని వారు తెలిపారు. హాస్పిటల్స్ లో మందులు కొంటే మరియు ల్యాబ్లో టెస్టులు చేయించుకుంటే బిల్లులు ఇవ్వరని సంబంధిత జిల్లా అధికారులు హాస్పిటల్లో విచారణ చేసి తప్పనిసరిగా ల్యాబ్ మరియు మందుల షాపులలో బిల్లులు ఇవ్వాలని ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా మెడికల్ షాపుల యాజమాన్యం మందులు ఎక్కువ రేట్లకు అమ్ముతూ ప్రజలను మోసం చేస్తున్నారని వారు వాపోయారు. మెడికల్ షాపులపై డ్రగ్స్ అధికారుల చర్యలు లేకపోవడం వల్ల విచ్చలవిడిగా అధిక రేట్లకు మందులు విక్రయిస్తున్నారని ప్రతి మెడికల్ షాప్ లో బిల్లు తప్పనిసరిగా ఇచ్చేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంబంధిత ప్రైవేట్ హాస్పిటల్స్ కు సంబంధించిన అధికారులు మరియు మెడికల్ షాపులకు సంబంధించిన డ్రగ్స్ అధికారులు జిల్లా వ్యాప్తంగా అన్ని హాస్పిటల్లో మరియు మెడికల్ షాపులు విచారణ జరపాలని వారు కోరారు. అదేవిధంగా ఆర్ఎంపి సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపి సెంటర్లను మూసివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ నాగేంద్ర జిల్లా కార్యవర్గ సభ్యులు బలరాం నాయక్ పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

## స్టార్ రైజ్ ఫైనాన్స్, షేర్స్ వ్యవస్థాపకులు శ్రీనివాసుల రెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాసే 169 మంది విద్యార్థులకు ప్రొద్దుటూరు స్టార్ రైస్ ఫైనాన్స్, షేర్స్ వ్యవస్థాపకులు ఎస్ శ్రీనివాస్ రెడ్డి గురువారం పరీక్ష సామాగ్రిని అందజేశారని పాఠశాల ఎంఈఓ 2 ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతు ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించి తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు సాధించి గొప్ప వ్యక్తులుగా తయారై సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, చంద్ర ఓబులరెడ్డి , నాగార్జునలు పాల్గొన్నారు.

# నాణ్యమైన చీని మొక్కలకు ప్రసిద్ధి హిమకుంట్ల

## కుటీర పరిశ్రమగా చీని నర్సరీలు... ఆరోగ్యమైన తల్లి మొక్కతో అంట్లు కట్టడం





సింహాద్రిపురం మేజర్‌న్యూస్ పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం హిమకుంట్ల గ్రామం చీని మొక్కలకు ప్రసిద్ధి ఇక్కడ చీని నర్సరీలు కుటీర పరిశ్రమలలాగా ఉంటాయి .దాదాపుగా ప్రతిరైతు ఒక ఎకరా లేదా అర్ధ ఎకరాలో మొక్కలు ఉత్పత్తి చేస్తూ ఉంటారు.దీనికి ప్రధానకారణం మా గ్రామంలో కానీ చుట్టుపక్కల గ్రామాల్లో కానీ నర్సరీలు అభివృద్ధి కావడానికి మా గ్రామ రైతులవద్ద శ్రేష్ఠమైన తల్లి మొక్క లభిస్తుండడమే ప్రధాన కారణం అందరికి చీని తోటలు ఉన్నాయి. వాటిలోనుండి మేలైన ఆరోగ్యవంతమైన తల్లిమొక్కతో అంట్లు కట్టడం చేస్తారు. అలా కట్టడం వల్ల మంచి మొక్క ఉత్పత్తి అవుతుంది. ఇక్కడ కనిపించే మొక్కలు హిమకుంట్ల గ్రామంలో చాలా బాగా అభివృద్ధి చేస్తున్నారు. నాణ్యమైన, ఆరోగ్యవంతమైన తల్లి మొక్కతో అంట్లు కట్టడంవల్ల ఈ మొక్కల పై రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతారు. ఎందుకంటే ఈ మొక్కలు ఏపుగా పెరిగి విపరీతమైన కాపు కాస్తాయని రైతులంటున్నారు. నాటుకునేవారు ఎకరాకు 100 మొక్కలు నాటుకుంటే సేద్యాలు చేసుకునేందుకు వీలుగా ఉంటాయని గ్రామ నర్సరీ రైతులు అంటున్నారు. ఈ చీని చెట్ల కొమ్మలను కోడూరు తదితర ప్రాంతాల వారు వచ్చి కొమ్మలను కట్ చేసుకొని వెళ్లి అక్కడ అంట్లు కట్టుకొని వాటిని విక్రయించడం జరుగుతుందన్నారు. చీని మొక్కలు అంటే ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చేది సింహాద్రిపురం మండలంలో అన్ని గ్రామాలలో మొక్కలు పెట్టినా కూడా హిమకుంట్ల గ్రామం మొక్కలకు రైతులు ఆసక్తి చూపుతారు. సింహాద్రిపురం మండలంలో రైతులు ఎక్కువగా చీని సాగు పైనే మక్కువ చూపుతున్నారు. ఒకప్పుడు బావులలో నీరు తక్కువగా ఉన్నా కూడా వాటిని ఏమిటో విధంగా ట్యాంకర్లతో నీళ్లు తోలి బ్రతికించుకున్నారు. కానీ ఇప్పుడు నీళ్లు సమృద్ధిగా ఉండడంతో రైతులు చినిపైనే ఆసక్తి చూపుతున్నారు. డ్రిప్పు పరికరాలు వచ్చినప్పుడు ఇంకా చీని మొక్కలు నాటడం ఎక్కువైంది అని రైతన్నలు అంటున్నారు. వంకలు వాగులలో సమృద్ధిగా నీరు ఉన్నందువలన పాత బావులలో మీరు వచ్చాయని, బోరు బావులు వేస్తే అక్కడ కూడా 500 లోపల నీళ్లు పడడంతో రైతులు చీని మొక్కలు నాటేందుకు ఆసక్తి చూపుతున్నారని చెప్పుకోవచ్చు. బెడ్డు వేసి విత్తనాలు జల్లి మొక్క మొలసినప్పుడు నుండి వాటిని ప్రత్యేక శ్రద్ధతో రైతన్నలు చూసుకోవడం జరుగుతుంది. ఆ తరువాత నాణ్యమైన చిని కొమ్మలు తీసుకొచ్చి ఆ జంబురు మొక్కలకు చీని కొమ్మలను అంటూ కట్టి అప్పటినుండి చూసుకుంటారు ప్రత్యేక శ్రద్ధతో చూసుకుంటారు. పని ఎక్కువైనా కూడా దాని తగ్గ ఆదాయం వస్తుందని రైతన్నలు అంటున్నారు. ఇక్కడ మొక్కలు సరసమైన రేట్లకే రైతులు అమ్ముతూ ఉంటారు.

## మావుళ్ళమ్మకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి



చక్రాయపేట మేజర్ న్యూస్: చిలేకంపల్లి లో మావుళ్ళమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. చిలేకంపల్లి మాజీ డీలర్ శివారెడ్డి, వాణి, గంగారపు శివారెడ్డి, రవికుమార్ రెడ్డిల ఆహ్వానం మేరకు ఆమె విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. మూడు రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో గ్రామ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేద పండితులు వారికి ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో మచ్చుమర్రి మహేశ్వర్ రెడ్డి, బొజ్జ మైసూరా రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి ,సైదాపురం నరసింహారెడ్డి ఇడుపులపాయ భాను కిరణ్, వెంకటాపురం జ్ఞానేశ్వర్ నాయుడు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు

## సతీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు




వేంపల్లి మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్‌కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పులివెందుల వైసీపీ నాయకులు గురువారం వేంపల్లిలోని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల టౌన్ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి ,వైస్ చైర్మన్ హఫీజ్ కౌన్సిలర్లు ఖాదర్బాషా రాజశేఖర్ రెడ్డి, పులివెందుల సోషల్ మీడియా అధ్యక్షుడు జహీర్, జిల్లా మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ భాష మరియు వైసీపీ నాయకులు రాజు ప్రశాంత్‌లు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్‌పై అవగాహన సదస్సు



కడప – మేజర్ న్యూస్ ఉద్యాన సహాయకులకు ఉద్యాన పంటలు, స్వర్ణాంధ్రప్రదేశ్ – 2047 విజన్ ప్లాన్ పై అవగాహనపై కలెక్టరేట్ లోని జెడిఏ మీటింగ్ హాల్ లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కెవికె సైబీకే ఊటుకూరు శాస్త్రవేత్త మానస, జిల్లా ఉద్యాన అధికారి ఎస్ఎస్సి సుభాషిని, పిడి ఏపీఎంఐపి వెంకటేశ్వర్ రెడ్డి, ఉద్యాన అధికారులు, డిజిటల్ గ్రీన్ సిబ్బం ది వెంకట గౌడ్, సహాయకులు ప్రవీణ గ్రామ ఉద్యాన సహాయకులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. డిజిటల్ గ్రీన్ పసుపు, ఎండుమిర్చి క్వాలిటీని ఎలా పరీక్ష చేయాలో డిజిటల్ ఎక్విప్మెంట్ ద్వారా వివరించడం జరిగింది. పిడి ఏపీఎంఐపి వెంకటేశ్వర్ రెడ్డి డ్రిప్పు పరికరాలపై గ్రామ ఉద్యాన సహాయకులకు అవగాహన కల్పించడం, వాటి ఉపయోగం గురించి, ఫైనల్ జాగ్రత్తగా చేయాలని తెలియజేయడం జరిగింది. డిటిహెచ్ ఎస్ఎస్వి సుభాషిని మాట్లాడుతూ.. ఉద్యాన పథకాలు అమలు చేసే విధానాన్ని ప్రతి రైతుకు చేరాలని, ఉద్యాన పంటలపై అవగాహన పెంచుకోవాలని, విజన్ ప్లాన్ కొరకు ఉద్యాన పంటలలో గ్రోత్రేట్ ఏ విధంగా పెంచాలనే దానిపై వివరించారు.



## సాయినాధునికి ప్రత్యేక పూజలు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయి బాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగిం చారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ ప్రారంభం




కడప మేజర్ న్యూస్ ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అఖిల భారత అగ్రగామి మహిళా సమితి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ తెలిపారు. గురువారం కడప నగరంలోని ఓం శాంతి నగర్‌లో నెలకొని ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయం నందు ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలు అభివృద్ధి పథంలోకి ముందుకు సాగడానికి కుట్టు మిషన్ కార్యక్రమాన్ని తీసుకెళున్నట్లు, కడప నగరంలోని మహిళలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్, మరియు లక్ష్మి సెహగల్ స్ఫూర్తితో మహిళా సమితి రాష్ట్రంలో ముందుకెళ్లడం జరుగుతుందని, మహిళలు సమాజంలో తమ కాళ్ళ మీద నిలబడడానికి అన్ని రంగాలలో ముందుకెళ్లడానికి అగ్రగామీ మహిళా సమితి మరెన్నో కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా ఉచిత కుట్టు మిషన్ పట్ల ఆసక్తి గల మహిళలందరూ 6302556256 నెంబర్‌ని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.


## ‘వాఘా’, ‘ఝాన్సీ’ సేవలు అభినందనీయం

### జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు



కడప మార్చి 06: పోలీస్ జాగిలాలు ‘వాఘా’, ‘ఝాన్సీ 11 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి, పలు కీలక విధులను సమర్ధవంతంగా నిర్వర్తించడం అభినందనీయమని జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం స్థానిక పెన్నార్ పోలీస్ హాలులో ‘వాఘా’, ‘ఝాన్సీ’ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పేలుడు పదార్ధాలను గుర్తించడంలో నేర్పరులు గా పేరుగాంచిన లాబ్రడార్ రిట్రీవర్ జాతికి చెందిన జాగిలాలు ‘వాఘా’, ‘ఝాన్సీ లను అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సుదీర్ఘ కాలంపాటు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ సందర్భంలో కూడా సంపూర్ణ ఆరోగ్యం తో, చురుగ్గా ఉండేలా కంటికి రెప్పలా చూసుకున్న హ్యాండ్లర్ లు డి.పీరయ్య ( ఏ.ఆర్ పి.సి 2342 ), బి.వి కృష్ణయ్య ( ఏ.ఆర్ పి.సి 3093) లను అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు ప్రత్యేకంగా శాలువా కప్పి అభినందించారు. పది సంవత్సరాల పాటు జాగిలాల బాగోగులు చూసుకునే నేపథ్యంలో వాటితో ఏర్పడ్డ అనుబంధాన్ని ముమ్మందు కూడా కొనసాగించి జాగ్రత్తగా చూసుకోవాలని ఆకాంక్షించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉమాదేవి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు పులివెందుల టౌన్ పెద్ద కొండప్పు కాలనీకి చెందిన క్రిష్టిపాటి వెంకటరామిరెడ్డి కుమారుడు బ్రహ్మానందరెడ్డి జాహ్నవి వివాహ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉమాదేవి వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను ఆప్యాయంగా పలకరిస్తూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం నూరేళ్ల బంధం అని వారికి తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందించారు. వాటిలో భాగంగా పలువురు మా దేవుని ఆప్యాయంగా పలకరించగా వారితో పలు విషయాలను ముచ్చటిస్తూ వివాహ వేడుకలలో ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో వివాహ బంధు మిత్రులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై నిరంత పోరాటం

వేంపల్లె మేజర్ న్యూస్:ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నట్లు వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన స్వగృహంలో వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తల మధ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులను, కార్యకర్తలను అభిమానులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి తమ తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో మనకు మంచి రోజులు రానున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యకర్తలు అధైర్య పడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని కోరారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మనందరం సమిష్టిగా కృషి చేస్తేనే వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతుందని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వైయస్సార్సీపి కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని తెలిపారు. గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ప్రతినెల ఏదో ఒక పథకం కింద కుటుంబానికి బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నదని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని ప్రజలు



బహాబాటంగా చెబుతున్నారని చెప్పారు. ఎక్కడ చూసినా ప్రజలు గత ప్రభుత్వంలోని బాగా సంక్షేమ పథకాలు అందుతుండేవని చర్చించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మునీర్ భాష, సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు రామచంద్రారెడ్డి, హేమాద్రి రెడ్డి, కొత్తూరు రెడ్డయ్య, బంక సోమేశ్వర్ రెడ్డి, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కర్రలతో, కత్తులతో దాడి

### కేసు నమోదు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ వైయస్ఆర్ జిల్లా పోరుమామిళ్ల పట్టణము, మండలం, ఎస్టి కాలనీ, ఆర్.ఎం.పి బాష స్థలంలో మంగళవారం పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల గ్రామానికి చెందిన నారిపోగు రాముడు, వయస్సు 38 సం"లు మరియు కొంతమంది కూలి పని చేస్తూ ఉండే సమయంలో. నారిపోగు రాముడు మరియు పెనుబడి వెంకటసుబ్బయ్య లపై పట్టణానికి చెందిన జగన్నాధం సుబ్బరాయుడు మరియు మరో నలుగురు కలిసి కర్రలు, కత్తులతో దాడి చేసి రక్త గాయాలు చేశారని పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్సై కొండారెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## ఎస్ డబ్ల్యు పిసి కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ మండలంలోని సోమిరెడ్డిపల్లె సచివాలయం ఒకటవ,రెండోవ పంచాయతీ కార్మికులు హరిత హారాలు ద్వారా పొడి చెత్త,తడి చెత్త వేరు వేరు చేసి ఎస్ డబ్ల్యు పిసి కేంద్రాలను తరలించే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శులు హరితహారులు ద్వారా పని చేయించుకోవాలని పరిశుద్ధం పైన అధికారులు దృష్టి పెట్టాలని మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి తెలిపారు అందులో భాగంగా మండల కేంద్రంలోని యస్ డబ్ల్యు పిసి కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధం పైన దృష్టి పెట్టిందని ప్రతి అధికారి పంచాయతీ పరిధిలోని పారిశుద్ధం పనుల చేయించుకోవాలని గ్రామాలలో రోడ్లపై చెత్త చెదారం మురికి నీరు వంటి ఉండకూడదని ఎక్కువ గ్రామాలలో పైపులైన్లు పగిలి రోడ్లపైకి నిరు వస్తున్నాయని వాటిని నివారించాలని ప్రతి నెలలో మూడో శనివారం పారిశుద్ధం పైనే స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛభారత్ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఇన్చార్జి విస్తరణ అధికారి ఈవోపీఆర్డి సురేష్ బాబు పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్ రావు, దస్తగిరి రామజ్యోతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# వక్ఫ్ భక్షణ' చట్టంను బహిష్కరించండి

### కాంగ్రెస్ పార్టీ నేతల పిలుపు

కడప మేజర్ న్యూస్ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వక్ఫ్ సవరణల చట్టం-2024 వాస్తవంగా ఆస్తుల భక్షణ చట్టం అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, కడప నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అఫ్జల్ ఖాన్, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం. రహమతుల్లా ఖాన్ విమర్శించారు. కడప నగరంలోని స్థానిక రెండో గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం ఈ చట్టానికి వ్యతిరేకంగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతవిద్వేష పాలకుడు ప్రధాని నరేంద్ర మోడీ 1995 వక్ఫ్ చట్టాన్ని రద్దుచేసి ఏకపక్షంగా కొత్తగా వక్ఫ్ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్ల వారు తెలిపారు. భారత రాజ్యాంగ విరుద్ధమైన ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరూ బహిష్కరించాలని పిలుపునిచ్చారు. వాస్తవంగా ఈ చట్టం దేశంలోని లక్షలాది కోట్ల రూపాయల సంపద కలిగిన వక్ఫ్ ఆస్తులను భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్ కలిసి కాజేసేందుకు కుట్ర పన్నినట్లు విమర్శించారు. పాత వక్ఫ్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో దేశస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఈ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందని తెలిపారు. వక్ఫ్ ఆస్తుల జోలికి వస్తే సహించమని హెచ్చరించారు. ప్రజలు ఈ చట్టాన్ని మూకుమ్మడిగా బహిష్కరించాలని మరోసారి పిలుపునిచ్చారు.



కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా వివిధ స్థాయిల్లో ప్రజా ఉద్యమాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రధానంగా రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల్లో ఎక్కువగా కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు ఉన్నాయని వారు తెలిపారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి అల్లా పేరిట నివేదించిన ఆస్తులను అధికారికంగా కాజేసేందుకు కేంద్ర రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వాలు పన్నాగం పండినట్లు ఆందోళన వ్యక్తం చేశారు.లక్షలాది కోట్ల రూపాయల విలువైన ఆస్తులను పోరాటం ద్వారా కాపాడు కుంటామని హెచ్చరించారు. అనంతరం పార్టీ కరపత్రా లను ప్రజలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సిరాజుద్దీన్, మహిళా నేతలు శ్యామలమ్మ, సంజయ్కాంత, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రతి నిధులు దినకర్ రెడ్డి, హమీద్, కమల్ బాషా, జహీర్ పాల్గొన్నారు..



## గండి క్షేత్రం తలనీలాల హక్కును దక్కించుకున్న ఆదినారాయణ..

గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం లో స్వామివారికి భక్తులు సమర్పించు తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కు పొందుటకు బహిరంగ వేలం పాట నిర్వహించామని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ కు చెందిన మథర్ హ్యూమన్ హెయిర్ ఎంటర్ప్రైజెస్ అధినేత ఆదినారాయణ రూ. 66వేలకు (అరవై ఆరు లక్షల రూపాయ లకు) హెచ్చు పాట పాడి హుక్కును పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సుదీర్ఘ పోరాటంతో భూములు స్వాధీన పరచుకున్న దళితులు

జమ్మలమడుగు మేజర్ న్యూస్:పెద్దముడియం మండలంలోని కొండ పాపాయి పల్లె గ్రామంలో దళితుల వర్గంకు చెందిన జంబుగాళ్ళ సుబ్బరాయుడు,జకాల నాగ ఓబులేసు, జంబుగాళ్ళ నడిపి ఓబులేసు, పలువురు దళితులకు చెందిన భూమిని 40 సంవత్సరాలుగా స్థానిక అగ్రవర్ణాలకు చెందిన రెడ్డిలు గత నలభై సంవత్సరాలుగా అక్రమంగా దళిత భూములను అనుభవిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది జనవరిలో కోర్టు ఆ భూములపై దళితులకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో వారు 45 ఏళ్ల సుదీర్ఘ భూ పోరాటం ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్,వర్కర్ ఫెడరేషన్ ధర్నా




ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ పట్టణ పరిధిలో ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎర్రగుంట్ల లోని నాలుగు రోడ్ల కూడలి యందు ధర్నా నిర్వహించడం జరిగింది .ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం ద్వారా 15 వేల రూపాయలు చెల్లించాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. గత ప్రభుత్వం కంటే ఫోటో ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెరుగైన పథకాలతో ఆటో కార్మికులను ఎన్నికల ముందు వాగ్దానం చేయడం జరిగింది దాన్ని ఆచరణలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు డిగ్రీలు పీజీలు చేసినా కూడా ఉద్యోగ అవకాశాలు లేక సొంత పెట్టుబడి తో ఆటోలు జీవనం సాగిస్తున్న ఆటో కార్మికులకు ప్రభుత్వం నుండి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు ఏఐటియుసి నాయకులు ఎం నారాయణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, ఈ శరత్, సిపిఐ సీనియర్ నాయకులు జి ప్రతాప్, ఆటో కార్మికులు సుబ్బయ్య, రామయ్య, తిరుపాల్, చాంద్ బాషా పాల్గొన్నారు.

## 9వ తేదీ నుండి ఉరుసు మహోత్సవం



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని శంఖవరం గ్రామంలో వెలసిన హజరత్ హాజీ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ వారి 39వ గంధం మహోత్సవం మార్చి 9వ తేదీన వైభవంగా నిర్వహించ నున్నట్లు ముజావర్ పి. ఓబయ్య తెలిపారు. 10న ఉరుసు, 11న తహలీల్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 9వ తేదీ హైదరాబాద్ వారిచే గొప్ప ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందన్నారు. 9,10 తేదీలలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని ముజావర్ ఓబయ్య తెలిపారు.

## నూతనంగా వేసిన సిమెంట్ రోడ్లను పరిశీలించిన బిజెపి నాయకులు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం అగ్రహారం గ్రామంలో నూతనంగా వేసిన సిమెంట్ రోడ్డును పరిశీలించి ఆ వీధిలోని ప్రజలతో మాట్లాడి నాణ్యత ప్రమాణాలు గురించి అడిగి తెలుసుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారోజు రమణాచారి మాట్లాడుతూ ఏ గ్రామంలో వారు ఆ గ్రామంలో ప్రభుత్వ నిధులతో చేస్తున్న ఏ పనైనా దగ్గరుండి పరిశీలించాలి అన్నారు. ఇంజనీర్లు, కాంట్రాక్టర్లతో. మీరే దగ్గరుండి పని చేయించుకోవాలని అప్పుడే నాణ్యత ప్రమాణాలు పాటిస్తారని తెలిపారు. మండల అధ్యక్షుడు నారిశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ అగ్రహారం గ్రామంలో సచివాలయానికి ప్రహరీ గోడ లేదని ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఏ సమస్య ఉన్నను మాకు తెలియపరిస్తే, ఆ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చేస్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ పందరి, బిజెపి మండల నాయకులు డి శ్రీనివాసులు రెడ్డి, పి బ్రహ్మయ్య, డి మోహన్ రెడ్డి, కందుకూరు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## జగన్ మతిభ్రమించి మాట్లాడడం తగదు

### జనసేన నాయకులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు. బుధవారం రోజున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి కార్పోరేటర్ కు ఎక్కువ ఎమ్మెల్యే కి తక్కువ అని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడం తగదన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో 175 సీట్లు వైయస్సార్సీపి పోటీ చేస్తే అందులో కేవలం 11 సీట్లు రావడంతో ఆయనకు మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడం లేదని, ఇకనైనా మాట్లాడేటప్పుడు ఆచితూచి వ్యవహరించాల్సిందిగా జనసేన నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ సభ్యులు కోటపాటి వెంకటేష్, మరియు పోరుమామిళ్ల మండల జనసేన నాయకులు నగిరి రమణయ్య, ఎక్కులూరి సిద్దు, రామాయణపు రామ్మోహన్, పాత కడప సిద్దయ్య తమ్మిశెట్టి రమణయ్య, పిన్నం గురప్ప, బొల్లు వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్లేస్మెంట్స్‌లో ట్రిపుల్ ఐటి విద్యార్థుల ప్రతిభ

### అభినందనలు తెలిపిన డైరెక్టర్, ఏఓ



వేంపల్లి మేజర్ న్యూస్ :ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి లో గురువారం నిర్వహించిన ప్లేస్మెంట్స్ లో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ఏడు మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా,పరిపాలన అధికారి రవికుమార్ లు తెలిపారు. 45 వేల రూపాయల జీతం తో బెంగళూరు లోని ఇంటెల్ కంపెనీ కి ఎంపిక అయ్యారని వారు తెలిపారు .ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్లేస్మెంట్ కో ఆర్డినేటర్ వినోద్ కుమార్,ప్లేస్మెంట్ ఆఫీస్ సుందర్,ఎలక్ట్రికల్ ఇంజ నీరింగ్ విభాగం ప్రొఫెసర్లు బీవీ సుధాకర్ రెడ్డి,అరుణ్ కుమార్ రెడ్డి,మధన్ కుమార్ లు విద్యార్థులను అభినందించారు.


## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాసే 60 విద్యార్థులకు గురువారం తమ్ముడు ఉదయ్ కిరణ్ జన్మదిన సందర్భంగా అన్న పూర్వపు విద్యార్థి రంగనాయకులు పరీక్ష సామాగ్రిని అందజేశారని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నిషార్ తెలిపారు. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించి తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు సాధించి గొప్ప వ్యక్తులుగా తయారై సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిషార్, లెక్చరర్ సావిత్రి పార్సల్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యల పరిష్కారానికై

# మార్చి 10న చలో విజయవాడ



జమ్మలమడుగు మేజర్ న్యూస్:అంగన్వాడి అసోసియేషన్ ప్రాజెక్టు కార్యదర్శి కామ్రేడ్ నరసమ్మ మార్చి 10వ తేదీన జరిగే అంగన్వాడి అసోసియేషన్ (ఏఐటియుసి) మహా ధర్నాను విజయవంతం చేయాలని జమ్మలమడుగు సిడిపిఓ అధికారి అయిన రాజేశ్వరి కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కామ్రేడ్ నరసమ్మ మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలను నట్టేట ముంచి వారి శ్రమను, శ్రామిక ద్రోపిడిని దోచుకోవడం అందరికీ తెలిసిన విషయమే అని ఇందులో భాగంగా ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ హామీలను నెరవేస్తామని హామీ ఇవ్వడం జరిగినదని,కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇన్ని నెలలు గడుస్తున్న అంగన్వాడి సమస్యలపై ఎండమావి నీటిలాగా కబుర్లు చెబుతూ ఉందన్నారు. అంగన్వాడి సమస్యలు నెరవేస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయకపోతే తిరుగుబాటు తప్పదు అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అదేవిధంగా గ్రాడ్యుటీ అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మినీ సెంట్రల్ గా మార్పు చేస్తూ వెంటనే జీవోను ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చేయాలని ,రాజకీయ జోక్యం అరికట్టాలని వారు అన్నారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలి అదేవిధంగా సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలని వారు అన్నారు.గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు మరియు టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలని అన్ని యాప్స్ కలిపి ఒకే యాప్ గా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20,000 వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సమ్మె కాలంలో చనిపోయిన వారి కూడా ఈపథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేసి మినీ చార్జీలు పెంచాలని అదేవిధంగా ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని వేతంతో కూడిన మెడికల్ లీవ్ కనీసం మూడు నెలలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మార్చి పదవ తేదీన జరిగే అంగన్వాడి అసోసియేషన్ మహాధర్నాను విజయవంతం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని వారు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అసోసియేషన్ కమిటీ సభ్యులు శివమ్మ, అశ్విని, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అంధుల ఆశ్రమంలో అన్నదానం



పులివెందుల మేజర్ న్యూస్ వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సింగారెడ్డి సతీష్ రెడ్డి 58 వ పుట్టినరోజు సందర్భంగా పులివెందుల పట్టణం నందు శ్రీ వీర అంధుల ఆశ్రమం లో పెనుగొండ చిన్న తరుణ్ మరియు షైక్ మాబాషా చోటు ఆధ్వర్యంలో నిరుపేదలకు భోజనాలు (మటన్ బిర్యాని )ఏర్పటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించేలా భగవంతుడు మరియు అనాథలు నిరుపేదలు ఆశీర్వదించాలని వారి జన్మదిన పురస్కరించుకొని సేవ దృక్పథంతో అందుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కార్తీక్, మహేంద్ర, వంశీ, సన్నీ మరియు అభిమానులు ఆశ్రమ వాసులు తదితరులు పాల్గొన్నారు....

